దోమకాటు వ్యాధులపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంటమాలజీ సిబ్బంది

హైదర్‌నగర్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జోన్ ఎంటమాలజీ విభాగం ఆధ్వ ర్యంలో శుక్రవారం ఫ్రైడే.. డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ జీవనజ్యోతి హైస్కూల్‌లో విద్యార్థులకు దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఎంటమాలజీ సూపర్‌వైజర్ నరసింహులు వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమ కాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యార్థులు నేర్చుకున్న విషయాలు చుట్టుపక్కల వారికి కూడా తెలియజెప్పాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లైఓవర్‌కు పీజేఆర్ పేరుపెట్టడంపై హర్షం



ఆల్విన్‌కాలనీలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న జైపాల్, కాంగ్రెస్ నాయకులు

హైదర్‌నగర్, జూన్27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం గచ్చిబౌలిలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్‌కు స్వర్గీయ పి.జనార్దన్‌రెడ్డి ఫ్లైఓవర్‌గా నామకరణం చేయడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపెటి జైపాల్ ఆధ్వర్యంలో నాయకులు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి ఆయన చిత్రానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు, రాజేందర్, కవిరాజ్, శ్రీదేవి, రూబెన్, సూర్యారాథోడ్, సత్యనారాయణ, రామచంద్ర, రాజేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మిసెస్ ఆసియా వరల్డ్-2025 విజేత రేవతి



హిమాయత్‌నగర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : యూఎస్‌తోపాటు భారత్‌లో 16 ఏళ్లకు పైగా సామాజిక సేవ, మహిళా సాధికారత, ప్రపంచ మానవతా విలువల కోసం కృషి చేస్తున్నందుకు గాను 'మిసెస్ ఆసియా వరల్డ్ 2025' కిరీటాన్ని నగరానికి చెందిన డాక్టర్ రేవతి దక్కించుకున్నారు. ఈ విషయాన్ని మానస్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ సూర్యరేవతి మెట్టుకూరు శుక్రవారం తెలిపారు. ఈనెల 22న దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ కార్యక్రమంలో ఈ అరుదైన గౌరవం దక్కిందన్నారు.

నేడు అవగాహన ఒప్పంద భేటీ

అల్వాల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): హెచ్ఎండీఏ సుమారు 160 ఎకరాల రక్షణ భూమిని సేకరించేందుకు 330 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షణ మంత్రిత్వశాఖ (ఎంవోడీ) బదిలీ చేయనుంది. ఇందుకు సంబంధించి శనివారం సికింద్రాబాద్ తెలంగాణ, ఆంధ్రాసబ్ ఏరియా ప్రధాన కార్యాలయంలో హెచ్ఎండీఏ అధికారులు, డిఫెన్స్ అధికారులు ప్రత్యేకంగా భేటీ అవుతున్నారు. ఈ భూమి రెండు ఎలివేటెడ్ కారిడార్లు శామీర్‌పేట్-ప్యారడైజ్- డైయిరీ ఫామ్ రోడ్డు-మేడ్చల్ వరకు చేపట్టే ఎలివేటెడ్ కారిడార్‌కు కీలకమైంది. భూమి అప్పగింత పూర్తయిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తుంది. రక్షణ మంత్రిత్వశాఖ (ఎంవోడీ) ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న తరువాత పనులు నిర్వహిస్తారు.

హైదర్‌నగర్‌లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి కోసం స్థల పరిశీలన

హైదర్‌నగర్, జూన్27 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జాతీయ రహదారిపై హైదర్‌నగర్ వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఇంజనీరింగ్ అధికారులు శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు.

వంద పడకల ఆస్పత్రికి లైన్ క్లియర్



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు కార్పొరేటర్ శ్రీనివాసరావు (ఫైల్‌ఫొటో)



కేపీహెచ్‌బీలో 100 పడకల ఆసుపత్రి నిర్మించేది ఇక్కడే

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి లైన్ క్లియర్ అయింది. కాలనీ లే అవుట్‌లోనే 1.72 ఎకరాల హౌసింగ్‌బోర్డు స్థలాన్ని సర్కారు దవాఖాన కోసం వదిలేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2023లో సాధారణ ఎన్నికలకు ముందు అప్పటి మంత్రి హరీష్‌రావు శంకుస్థాపన చేశారు. పనులు ఆగిపోవడంపై ఈనెల 3న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు స్థానికులతో కలిసి నిరసన చేపట్టారు. గవర్నమెంట్ హాస్పిటల్ కోసం కార్పొరేటర్ మందడితో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనూ చౌదరిని ఈనెల 19న కలిసి విన్నవించారు. తాజాగా దీనిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించడంతో ఫైల్ ముందుకు కదిలింది. స్థలాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు శుక్రవారం టీజీహెచ్‌బీ వెస్ట్రన్ డివిజన్ ఈఈ కిరణ్ బాబు అప్పగించడంతో త్వరలోనే పట్టాలెక్కనుంది. త్వరలో ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు.

కనుల పండువగా జగన్నాథ రథయాత్ర



ఇస్కాన్ జగన్నాథ రథయాత్రలో భక్తులు

హైదర్‌నగర్, జూన్27 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ జగన్నాథ రథయాత్ర ఇస్కాన్ కూకట్‌పల్లి అధ్యక్షుడు మహా శృంగదాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కూకట్‌పల్లి ప్రాంతం హరేరామ.. హరేకృష్ణ నామస్మరణలతో మార్మోగింది. హైదర్‌నగర్‌లోని విజయలక్ష్మి అమ్మవారి దేవాలయం నుంచి రథయాత్ర ప్రారంభమై నిజాంపేట రోడ్, జేఎన్‌టీయూ, కేపీహెచ్‌బీ కాలనీ, వివేకానందనగర్, కూకట్‌పల్లి మీదుగా వై జంక్షన్ వరకు సాగింది. రథయాత్రలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని జగన్నాథ, బలభద్ర, సుభద్ర మూర్తులను దర్శించుకున్నారు. రథయాత్రలో పలువురు దేశవిదేశాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. దారిపొడవునా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

విగ్రహాలను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం



మహాబలిపురంలో తయారీలో ఉన్న విగ్రహాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి. జూన్ 27(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో ఏర్పాటు చేయబోయే హనుమాన్, గరుడ అల్వార్ విగ్రహాలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. శుక్రవారం మహాబలిపురం వెళ్లి అక్కడ నిర్మాణ దశలో ఉన్న విగ్రహాలను పరిశీలించి నిర్మాణదారులకు రూ. 10 లక్షల చెక్కును అందజేశారు. అత్యంత రమణీయంగా విగ్రహాలను తీర్చిదిద్దాలని వారికి సూచించారు. కూకట్‌పల్లిలోని సీతారామచంద్రస్వామి ఆలయం ప్రధాన ద్వారానికి ఇరువైపులా హనుమాన్, గరుడ అల్వార్‌ల 18 అడుగుల భారీ విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ తులసీ రావు తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడు తల్లికి అప్పగింత

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లిలోని సాయిబాలాజీ లేడీస్ హాస్టల్ వద్ద శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో రాహుల్ (6) అనే బాలుడు తప్పిపోయాడు. చుట్టు పక్కల గాలించినా బాబు జాడ కనిపించకపోవడంతో తల్లి సంధ్యారాణి కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు బాలుడి ఫొటోను అన్ని పోలీసుస్టేషన్లకు పంపారు. ఉదయం 11 గంటల సమయంలో ఎర్రగడ్డ మార్కెట్ వద్ద ఏడ్చుకుంటూ ఉండటాన్ని సనత్‌నగర్ పోలీసులు గుర్తించి కూకట్‌పల్లి పీఎస్‌కు సమాచారం ఇచ్చారు. బాలుడి తల్లికి సనత్‌నగర్ పీఎస్‌లో అప్పగించారు. సత్వరం స్పందించి తప్పిపోయిన తన కుమారుడిని క్షేమంగా అప్పగించిన పోలీసులకు సంధ్యారాణి కృతజ్ఞత తెలిపారు.

వంతెనపై అక్రమ పార్కింగ్‌కు చెక్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



మాధవరం కాలనీ వంతెనపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటున్న ట్రాఫిక్ పోలీసులు

హైదర్‌నగర్, జూన్27 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ మాధవరం కాలనీలోని నాలాపై నిర్మించిన వంతెన మీద అక్రమ పార్కింగ్ పై శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'లో ఇదేమి చోద్యం అనే కథనానికి పోలీసులు స్పందించారు. వంతెనపై నిలిపి ఉంచిన వాహనాలకు కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు చలాన్లు విధించి టోయింగ్ వాహనంతో వాటిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇకపై ప్రతీరోజు వంతెనను పరిశీలిస్తామని వాహనాలు నిలిపి ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ముత్తు యాదవ్ హెచ్చరించారు.

జాబ్ మేళాకు అపూర్వ స్పందన



జాబ్‌మేళాలో పాల్గొన్న నిరుద్యోగులు

హైదర్‌నగర్, జూన్27 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్‌లోని సమతనగర్‌లోని రిషి మహిళా కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాకు నిరుద్యోగుల నుండి విశేష ఆదరణ లభించింది. ఈ జాబ్‌మేళాలో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, మార్కెటింగ్, ఫార్మా, లాజిస్టిక్స్, ఫుడ్ తదితర రంగాలకు చెందిన కంపెనీలు పాల్గొన్నాయి. ఆయా కంపెనీలు సుమారు 300 మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి వారికి నియామక పత్రాలు అందజేశారు. జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు కళాశాల కరస్పాండెంట్ రాజశ్రీ అకాడమిక్స్ హెడ్ గంగాధర్ అభినందనలు తెలిపారు.

నిషేధం విధించినా కొనసాగుతున్న గేమ్స్ బెట్టింగ్



మాట్లాడుతున్న అభయ్ రాజ్‌మిశ్రా

పంజాగుట్ట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఆన్‌లైన్ రియల్ మనీ గేమ్స్‌పై పూర్తిస్థాయి నిషేధం విధించడంతో ఆఫ్‌షోర్ ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్, క్యాసినోలు విపరీతంగా లబ్ధిపొందుతున్నాయని, ఇది దేశీయ గేమింగ్ పరిశ్రమను చంపుతోందని తమ అధ్యయనంలో వెల్లడైందని పబ్లిక్ రెస్పాన్స్ ఎగైనెస్ట్ హెల్ప్‌నెస్ అండ్ యాక్షన్ ఫర్ రిడ్రెస్సల్ (ప్రహార్) సంస్థ అధ్యక్షుడు అభయ్ రాజ్‌మిశ్రా అన్నారు. శుక్రవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్లిక్, బెట్,రిపీట్, కన్స్యూమర్ సర్వే ఆన్ ఫోర్సెస్ డ్రైవింగ్ ఆన్‌లైన్ బెట్టింగ్ అండ్ గ్యాంబ్లింగ్ ఇన్ తెలంగాణ పేరిట తాము ఇటీవల అధ్యయనం చేశామని, రియల్ మనీ గేమింగ్‌లో పాల్గొనే 2,671 మందితో మాట్లాడడం జరిగిందని తెలిపారు. వాటిని క్రోడీకరించి ఒక నివేదికను రూపొందించామన్నారు. తెలంగాణలో రియల్ మనీ గేమింగ్ చట్టవిరుద్ధమని 96 శాతం మంది వినియోగదారులకు తెలుసు, అయినప్పటికీ ఇప్పటికీ ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్, క్యాసినో బెట్టింగ్‌లో పాల్గొంటున్నారు. దాదాపు 87 శాతం మంది ప్రతి రోజూ ఆడుతున్నారని తెలిపారు. త్వరగా డబ్బు సంపాదించడం, వినోదం వంటి అంశాలు ఈ బెట్టింగ్‌కు ప్రధా న ప్రేరకాలుగా నిలుస్తున్నాయని అన్నారు. యువత, మహిళలు ఆటలు ఆడుతూ పెద్ద మొత్తంలో డబ్బులు పోగొట్టుకుంటున్నారని పేర్కొన్నారు. సమావేశంలో సంస్థ దక్షిణ భారత కన్వీనర్ మగేశ్వరణ్, రాష్ట్ర ఇన్‌చార్జి డి.లక్ష్మణ్ యాదవ్, డి.భారతి పాల్గొన్నారు.

దోమకాటు వ్యాధులపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంటమాలజీ సిబ్బంది

హైదర్‌నగర్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జోన్ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే.. ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ జీవనజ్యోతి హైస్కూల్‌లో విద్యార్థులకు దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఎంటమాలజీ సూపర్‌వైజర్ నరసింహులు వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమ కాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యార్థులు నేర్చుకున్న విషయాలు తల్లిదండ్రులతో పాటు చుట్టుపక్కల వారికి కూడా తెలియజెప్పాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లైఓవర్‌కు పీజేఆర్ పేరు పెట్టడంపై హర్షం



ఆల్విన్‌కాలనీలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న జైపాల్, కాంగ్రెస్ నాయకులు

హైదర్‌నగర్, జూన్27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం గచ్చిబౌలిలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్‌కు స్వర్గీయ పి.జనార్దన్‌రెడ్డి ఫ్లైఓవర్‌గా నామకరణం చేయడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ ఆధ్వర్యంలో నాయకులు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి ఆయన చిత్రానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు, రాజేందర్, కవిరాజ్, శ్రీదేవి, రూబెన్, సూర్యారాథోడ్, సత్యనారాయణ, రామచంద్ర, రాజేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణం



హైదర్‌నగర్, జూన్27 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్‌లోని సీతారామాంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీరాములోరి జన్మనక్షత్రం పునర్వసు సందర్భంగా సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ బండి రమేష్ కుటుంబంతో కలిసి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

హైదర్‌నగర్‌లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి కోసం స్థల పరిశీలన



హైదర్‌నగర్, జూన్27 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జాతీయ రహదారిపై హైదర్‌నగర్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఇంజనీరింగ్ అధికారులు శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రాంతంలో రోడ్డు దాటుతూ పలువురు మృత్యువాత పడ్డారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపాదనలున్నా అవి కార్యరూపం దాల్చడం లేదు. ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణం కోసం ఇంజనీరింగ్ అధికారులు సర్వే చేసి కొలతలు సేకరించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్వే సిబ్బందికి స్థానికులు అడ్వకేట్ సిందం శ్రీకాంత్, నరేందర్‌రెడ్డి, షకీల్, పాషా, దారుపల్లి అనిల్, హుస్సేన్ సహకరించారు.





హైదర్‌నగర్ విజయలక్ష్మి అమ్మవారి దేవాలయం నుంచి ప్రారంభమైన ఇస్కాన్ జగన్నాథ రథయాత్ర, దారిపొడవునా భక్తుల కోలాహలం

కనుల పండువగా జగన్నాథ రథయాత్ర

హైదర్‌నగర్, జూన్27 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ జగన్నాథ రథయాత్ర ఇస్కాన్ కూకట్‌పల్లి అధ్యక్షుడు మహా శృంగ దాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కూకట్‌పల్లి ప్రాంతం హరేరామ.. హరేకృష్ణ నామస్మరణలతో మార్మోగింది. హైదర్‌నగర్‌లోని విజయలక్ష్మి అమ్మవారి దేవాలయం నుంచి రథయాత్ర ప్రారంభమై నిజాంపేట రోడ్, జేఎన్‌టీయూ, కేపీహెచ్‌బీ కాలనీ, వివేకానందనగర్, కూకట్‌పల్లి మీదుగా వై జంక్షన్ వరకు సాగింది. రథయాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జగన్నాథ, బలభద్ర, సుభద్ర మూర్తులను దర్శించుకున్నారు. రథయాత్రలో పలువురు దేశవిదేశాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. దారిపొడవునా నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

నిషేధం విధించినా కొనసాగుతున్న గేమ్స్ బెట్టింగ్



మాట్లాడుతున్న అభయ్ రాజ్‌మిశ్రా

పంజాగుట్ట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఆన్‌లైన్ రియల్ మనీ గేమ్స్‌పై పూర్తిస్థాయి నిషేధం విధించడంతో ఆఫ్ షోర్ ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్, క్యాసినోలు విపరీతంగా లబ్ధిపొందుతున్నాయని, ఇది దేశీయ గేమింగ్ పరిశ్రమను చంపుతోందని తమ అధ్యయనంలో వెల్లడైందని పబ్లిక్ రెస్పాన్స్ ఎగైనెస్ట్ హెల్ప్‌నెస్ అండ్ యాక్షన్ ఫర్ రిడ్రెస్సల్ (ప్రహార్) సంస్థ అధ్యక్షుడు అభయ్ రాజ్‌మిశ్రా అన్నారు. శుక్రవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్లిక్, బెట్,రిపీట్, కన్స్యూమర్ సర్వే ఆన్ ఫోర్సెస్ డ్రైవింగ్ ఆన్‌లైన్ బెట్టింగ్ అండ్ గ్యాంబ్లింగ్ ఇన్ తెలంగాణ పేరిట తాము ఇటీవల అధ్యయనం చేశామని, రియల్ మనీ గేమింగ్‌లో పాల్గొనే 2,671 మందితో మాట్లాడడం జరిగిందని తెలిపారు. వాటిని క్రోడీకరించి ఒక నివేదికను రూపొందించామన్నారు. తెలంగాణలో రియల్ మనీ గేమింగ్ చట్టవిరుద్ధమని 96 శాతం మంది వినియోగదారులకు తెలుసు, అయినప్పటికీ ఇప్పటికీ ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్, క్యాసినో బెట్టింగ్‌లో పాల్గొంటున్నారు. దాదాపు 87 శాతం మంది ప్రతి రోజూ ఆడుతున్నారని తెలిపారు. త్వరగా డబ్బు సంపాదించడం, వినోదం వంటి అంశాలు ఈ బెట్టింగ్‌కు ప్రధాన ప్రేరకాలుగా నిలుస్తున్నాయని అన్నారు. యువత, మహిళలు ఆటలు ఆడుతూ పెద్ద మొత్తంలో డబ్బులు పోగొట్టుకుంటున్నారని పేర్కొన్నారు. సమావేశంలో సంస్థ దక్షిణ భారత కన్వీనర్ మగేశ్వరణ్, రాష్ట్ర ఇన్‌చార్జి డి.లక్ష్మణ్ యాదవ్, డి.భారతి పాల్గొన్నారు.

నేడు అవగాహన ఒప్పంద భేటీ

అల్వాల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): హెచ్ఎండీఏ సుమారు 160 ఎకరాల రక్షణ భూమిని సేకరించేందుకు 330 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షణ మంత్రిత్వశాఖ (ఎంవోడీ) బదిలీ చేయనుంది. ఇందుకు సంబంధించి శనివారం సికింద్రాబాద్ తెలంగాణ, ఆంధ్రాసబ్ ఏరియా ప్రధాన కార్యాలయంలో హెచ్ఎండీఏ అధికారులు, డిఫెన్స్ అధికారులు ప్రత్యేకంగా భేటీ అవుతున్నారు. ఈ భూమి రెండు ఎలివేటెడ్ కారిడార్లు శామీర్‌పేట్-ప్యారడైజ్- డైయిరీ ఫామ్ రోడ్డు-మేడ్చల్ వరకు చేపట్టే ఎలివేటెడ్ కారిడార్‌కు కీలకమైంది. భూమి అప్పగింత పూర్తయిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తుంది. రక్షణ మంత్రిత్వశాఖ(ఎంవోడీ) ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న తరువాత పనులు నిర్వహిస్తారు.

ఆదర్శనగర్‌లో కార్పొరేటర్ రాగం పర్యటన

గచ్చిబౌలి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్, గోపీనగర్, ప్రశాంతినగర్, బాపునగర్‌లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అధికారులతో కలిసి శుక్రవారం పర్యటించారు. ఆయన మాట్లాడుతూ త్వరలో బస్తీలల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని, ఎక్కడి నుంచి ఎక్కడి వరకు సీసీ రోడ్లు వేయాల్సి ఉందో అధికారులు కొలతలు తీసుకుంటారని తెలిపారు.

మిసెస్ ఆసియా వరల్డ్-2025 విజేత రేవతి



హిమాయత్‌నగర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : యూఎస్‌తోపాటు భారత్‌లో 16 ఏళ్లకు పైగా సామాజిక సేవ, మహిళా సాధికారత, ప్రపంచ మానవతా విలువల కోసం కృషి చేస్తున్నందుకు గాను 'మిసెస్ ఆసియా వరల్డ్ 2025' కిరీటాన్ని నగరానికి చెందిన డాక్టర్ రేవతి దక్కించుకున్నారు. ఈ విషయాన్ని మానస్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ సూర్యరేవతి మెట్టుకూరు శుక్రవారం తెలిపారు. ఈనెల 22న దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ కార్యక్రమంలో ఈ అరుదైన గౌరవం దక్కిందన్నారు.

స్టాఫ్ కళాశాలలో అరుదైన మామిడి రకాలు

రాయదుర్గం, జూన్27 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాలలో శుక్రవారం మామిడి మొక్కలు నాటారు. ఎస్కీ ఆవరణలో అనేకరకాల వృక్షాలున్నప్పటికీ కేసర్, దశేరి, బంగినపల్లి, అల్ఫాన్సో, నీలం, రత్నగిరి, హిమసాగర్ వంటి అరుదైన రకాల మామిడి మొక్కలను ప్రత్యేకంగా తెప్పించి నాటారు.

వంతెనపై అక్రమ పార్కింగ్‌కు చెక్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



మాధవరం కాలనీ వంతెనపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటున్న ట్రాఫిక్ పోలీసులు

హైదర్‌నగర్, జూన్27 (ఆంధ్రజ్యోతి): వివేకానంద నగర్ డివిజన్ మాధవరం కాలనీలోని నాలాపై నిర్మించిన వంతెన మీద అక్రమ పార్కింగ్ పై శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'లో ఇదేమి చోద్యం అనే కథనానికి పోలీసులు స్పందించారు. వంతెనపై నిలిపి ఉంచిన వాహనాలకు కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు చలాన్లు విధించి టోయింగ్ వాహనంతో వాటిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇకపై ప్రతీరోజు వంతెనను పరిశీలిస్తామని వాహనాలు నిలిపి ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ముత్తు యాదవ్ హెచ్చరించారు.

జాబ్ మేళాకు అపూర్వ స్పందన



జాబ్‌మేళాలో పాల్గొన్న నిరుద్యోగులు

హైదర్‌నగర్, జూన్27 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్‌లోని సమతనగర్‌లోని రిషి మహిళా కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాకు నిరుద్యోగుల నుండి విశేష ఆదరణ లభించింది. ఈ జాబ్‌మేళాలో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, మార్కెటింగ్, ఫార్మా, లాజిస్టిక్స్, ఫుడ్ తదితర రంగాలకు చెందిన కంపెనీలు పాల్గొన్నాయి. ఆయా కంపెనీలు సుమారు 300 మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి వారికి నియామక పత్రాలు అందజేశారు. జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు కళాశాల కరస్పాండెంట్ రాజశ్రీ అకాడమిక్స్ హెడ్ గంగాధర్ అభినందనలు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చందానగర్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): తారానగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఈ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ శివప్రసాద్ తెలిపారు. వెంకటాద్రినగర్, లింగంపల్లి, పోచమ్మ టెంపుల్ ఎదురుగా ఉన్న రోడ్డు, పీజేఆర్ స్టేడియం, శివాజీనగర్ తారానగర్ విలేజ్ వెనుక రోడ్డు, విద్యానికేతన్ స్కూల్, తారానగర్ మజీద్‌రోడ్డులో విద్యుత్ ఉండదని తెలిపారు. రామాలయ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5 వరకు హుడా ట్రేడ్ సెంటర్, ఓల్డ్ లింగంపల్లి, లింగంపల్లి సాయిబాబా టెంపుల్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని డీఈ తెలిపారు.


హైడ్రా కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రుక్మిణి ఎస్టేట్స్‌వాసులు

పార్కు స్థలాన్ని కాపాడండి
హైడ్రా కమిషనర్‌కు రుక్మిణి ఎస్టేట్స్ ఓనర్స్ వినతి

పేట్‌బషీరాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల గ్రామంలోని హుడా లేఅవుట్‌లో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ పార్కు స్థలాన్ని కాపాడాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు శుక్రవారం రుక్మిణి ఎస్టేట్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యు లు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రాన్ని పరిశీలించిన రంగనాథ్ కూక ట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు ఫోన్ చేసి పార్కులో జరుగు తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సూచించారని బీజేపీ నాయకుడు ఆకుల సతీష్, నల్ల జయశంకర్, కాలనీ అధ్యక్షుడు అప్పాల శేఖర్ తెలిపారు.

సర్కిల్ కార్యాలయం ఎదుట నిరసన

కుత్బుల్లాపూర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రుక్మిణి ఎస్టేట్స్‌లో కబ్జాకు గురవుతున్న పార్కు స్థలాన్ని పరిరక్షించాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. వీరికి మద్దతు తెలుపుతూ బీజేపీ నాయకులు ఆకుల సతీష్, జయశంకర్ గౌడ్ పాల్గొన్నారు. పార్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఉప కమిషనర్ (డీసీ)కు ఫిర్యాదు చేద్దామనుకుంటే ఆయన సెలవులో ఉండటంతో గేటుకు వినతిపత్రం అందజేసి వినూత్నంగా నిరసన తెలిపారు.


కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, అతిథులు

ఘనంగా హెలెన్‌కెల్లర్ జయంతి

జీడిమెట్ల, జూన్27 (ఆంధ్రజ్యోతి): హెలెన్‌కెల్లర్ జయంతిని శుక్రవారం సూరారం కాలనీలోని లూయిస్ బ్రెయిలీ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన స్థానిక జిలా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు దామోదర్‌రెడ్డి జ్ఞాప కార్థం ఆర్థిక సాయం చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, వినోద్‌కుమార్, రాజేంద్రప్రసాద్, హెచ్‌ఎం వెంకటేశ్వరు, హనుమంత రావు, ప్రవీణ్‌కుమార్‌గౌడ్, అంజయ్య గౌడ్, నరేందర్ రెడ్డి, అనిత పాల్గొన్నారు.

నేడు అవగాహన ఒప్పంద భేటీ

అల్వాల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ తెలంగాణ, ఆంధ్రాస బ్‌ఏరియా ప్రధాన కార్యాలయంలో హెచ్‌ఎండీఏ అధికారులు, డిఫెన్స్ అధికా రులు శనివారం ప్రత్యేకంగా భేటీ అవుతున్నారు. రెండు ఎలివేటెడ్ కారిడార్లు... శామీర్‌పేట్- ప్యారడైజ్- డైరీఫామ్ రోడ్డు- మేడ్చల్ వరకు చేపట్టే ఎలివేటెడ్ కారిడార్‌కు కీలకమైంది. 160 ఎకరాల(డిఫెన్స్) రక్షణ భూమిని సేకరించేందుకు 330 ఎకరాల ప్రభుత్వ భూమిని బదిలీ చేయనుంది. రక్షణ మంత్రిత్వశాఖ(ఎంవోడీ) ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న తరువాత పనులు నిర్వహి స్తారు. ఈ భూమి అప్పగింత పూర్తయిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని ప్రారంభించనుంది.

గజానికో గుంత..
ప్రమాదాల చింత!

- మల్లంపేటలో అధ్వానంగా రోడ్లు
- ప్రజల విజ్ఞప్తులు పట్టించుకోని అధికారులు
- బాలుడి మృతితో రోడ్లపైకి వచ్చేందుకు జంకుతున్న వాహనదారులు


రత్నదీప్ సూపర్ మార్కెట్ ముందు రోడ్డుపై ఏర్పడిన గుంతలు, నిలిచిన నీరు

దుండిగల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): దుండగల్ మున్సిపాలిటీ మల్లంపేటలోని రోడ్లు కంకర తేలి, గుంతలు పడి అధ్వానంగా తయారు కావడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా మల్లంపేటలోని రత్నదీప్ సూపర్ మార్కెట్ మొదలుకుని గ్రామ చౌరస్తా వరకు రోడ్డుపై గజానికో గుంత ఏర్పడింది. ఆ గుంతల్లో వర్షం నీరు, డ్రైనేజీ నీరు చేరడంతో పాటు కంకర తేలడంతో గుంతలు పెద్దగా మారి వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు. గుంతలు పడ్డ ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు పలు మార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. శుక్రవారం టిప్పర్ ప్రమాదంలో బాలుడు మృతి చెందిన రోడ్డును కూడా పూర్తిస్థాయిలో నిర్మించలేదు. కంకర తేలి గుంతలమయంగా ఉన్న ఈ రోడ్డులో ద్విచక్ర వాహనదారులు జారి పడుతున్నారు. బాలుడి మృతి నేపథ్యంలో మల్లంపేటలోని రోడ్లపై ప్రయాణిం చేందుకు వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. మరో ప్రమాదం జరగక ముందే పూర్తిస్థాయిలో రోడ్లను నిర్మించడంతో పాటు గుంతలు పడి అధ్వానంగా ఉన్న రోడ్లకు మరమ్మతు చేపట్టాలని అధికారులకు స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.


మల్లంపేట రోడ్డుపై నిలిచిన నీరు

పరిమళించిన మానవత్వం



బ్యాటరీ సమస్యతో దివ్యాంగుడి ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ఒక్కసారిగా నిలిచిపోయింది. దీంతో దివ్యాంగుడు పడుతున్న బాధను చూడలేక ఓ ద్విచక్ర వాహనదారుడు ఇలా తన కాలితో ట్రై సైకిల్‌ను నెట్టుకుంటూ వెళ్లి తనలో మానవత్వాన్ని చాటుకున్నాడు.

పేట్‌బషీరాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి)

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పేట్‌బషీరాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఈ కింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 10 నుంచి 11 గంటల వరకు కేవీఆర్ రోడ్డు, విజయ శాంతి జాలీ, సినీప్లానెట్ రోడ్డు, ఎన్‌సీఎల్ కాలనీ, నందకాసుపత్రి రోడ్డు, కొంపల్లి గ్రామాల్లో విద్యుత్ ఉండదన్నారు.

ప్రాగాటూల్స్ సబ్-స్టేషన్ పరిధిలో..

మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి 9.30 గంటల వరకు సాయిబాబానగర్, ఎంఎన్‌రెడ్డినగర్ ఫేజ్-1,2. వాజ్ పేయినగర్, పద్మానగర్ ఫేజ్-2, నాగులకుంట, పైప్‌లైన్ రోడ్డులో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ జ్ఞానేశ్వర్ తెలిపారు.


వేం నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వెన్నెలగడ్డ రోడ్డు విస్తరణను నిలిపివేయాలి

పేట్‌బషీరాబాద్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): వెన్నెలగడ్డ 60 అడుగుల రోడ్డు విస్తరణతో ఎంతోమంది నిరుపేదలు ఇల్లు కోల్పోయి రోడ్డున పడతా రని, రోడ్డు విస్తరణను నిలిపివేయాలని జీడిమెట్ల గ్రామస్తులు, లక్ష్మీగంగా ఎన్‌క్లేవ్ ప్రతినిధులు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంతరెడ్డి ఆధ్వర్యం లో వారు శుక్రవారం వేం నరేందర్‌రెడ్డిని కలిశారు. వెన్నెల గడ్డలోని సెయింట్ ఆంథోని స్కూల్ నుంచి వెన్నెలగడ్డ చెరువుకట్ట జీడిమెట్ల గ్రామం మీదుగా లక్ష్మీగంగా ఎన్‌క్లేవ్‌వరకు 60 అడుగుల రోడ్డు మంజూరైందని, ఇటీవల రోడ్డుకు ఇరువైపులా ఉన్న నిర్మాణదారులకు అధికారులు నోటీసులు ఇచ్చా రని తెలిపారు. ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారంతా పేదలేనని, రోడ్డు విస్తరణతో వారంతా రోడ్డున పడతారని, రోడ్డు నిర్మాణాన్ని రద్దు చేయించాలని కోరుతూ వేం నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు దమ్మని శ్రావణ్‌కుమార్, సిద్దనేళ్ల సంజీవ్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, కౌషిక్, రమణారెడ్డి, సంతోష్‌కుమార్‌లు ఉన్నారు.

లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో
జీడిమెట్ల పీఎస్‌కు మొదటి స్థానం


డీసీపీ సురేష్‌కుమార్ నుంచి సర్టిఫికెట్ అందుకుంటున్న సీఐ గడ్డం మల్లేష్

జీడిమెట్ల,జూన్27(ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో జీడిమెట్ల పోలీసు స్టేషన్ మొదటి స్థానంలో నిలిచింది. జీడిమెట్ల పీఎస్‌కు 145 కేసులు టార్గెట్ ఇవ్వగా, అధికారులు, సిబ్బంది తీవ్రస్థాయిలో కృషి చేసి లక్ష్యాన్ని అధిగమించి 180 కేసులను పరిష్కరించారు. ఈనేపథ్యంలో శుక్రవారం బాలానగర్ డీసీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్‌తో పాటు హెడ్‌కానిస్టేబుల్ రాజశేఖర్, కానిస్టేబుళ్లు శ్రీకాంత్, నర్సింహులు సీపీ అవినాష్ మహంతి, బాలానగర్ డీసీపీ కె.సురేష్‌కుమార్‌లు అవార్డులు, రివార్డులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సీఐ మల్లేష్ మాట్లాడుతూ, తమ స్టేషన్ అధికారులు, సిబ్బంది సహకారం, కృషి వల్లే లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంలో జీడిమెట్ల పోలీసుస్టేషన్ మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌ఓసీల పంపిణీ

కుత్బుల్లాపూర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్‌కు చెందిన రామాంజనేయులు, గాజులరామారం రోడామిస్త్రీనగర్ కు చెందిన అమ్ముల్లా తస్లీం, గాంధీనగర్‌కు చెందిన బేసన్ గౌరిబాయిలు అనారోగ్యం తో బాధపడుతున్నారు. వీరు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ఆశ్రయించగా, ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి రామాంజనేయులుకు రూ.75 వేలు, అమ్ముల్లా తస్లీంకు రూ.2 లక్షలు, బేసన్ గౌరీబాయికి రూ.75 వేలు ఆర్థిక సాయం మంజూరు చేయించారు. శుక్రవారం చింతల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్, గాజులరామారం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు విజయ రాంరెడ్డిలు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌ఓసీలను అందజేశారు. కార్యక్రమంలో కాస్తూరి బాలరాజు, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

నిషేధం విధించినా కొనసాగుతున్న గేమ్స్ బెట్టింగ్
ప్రహార్ సంస్థ అధ్యక్షుడు అభయ్ రాజ్‌మిశ్రా

పంజాగుట్ట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఆన్‌లైన్ రియల్ మనీ గేమ్స్‌పై పూర్తిస్థాయి నిషేధం విధించడంతో ఆఫ్ షోర్ ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్, క్యాసినోలు విపరీతంగా లబ్ధిపొందుతున్నాయని, ఇది దేశీయ గేమింగ్ పరిశ్రమను దెబ్బతీస్తోందని తమ అధ్యయనంలో వెల్లడైందని పబ్లిక్ రెస్పాన్స్ ఎగైనెస్ట్ హెల్ప్‌నెస్ అండ్ యాక్షన్ ఫర్ రిడ్రెస్సల్(ప్రహార్) సంస్థ అధ్యక్షుడు అభయ్ రాజ్‌మిశ్రా అన్నారు. శుక్రవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో రియల్ మనీ గేమింగ్ చట్టవిరుద్ధమని 96 శాతం మంది వినియోగదారులకు తెలుసు, అయినప్పటికీ ఇప్పటికీ ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్, క్యాసినో బెట్టింగ్‌లో పాల్గొంటున్నారని అన్నారు. దాదాపు 87 శాతం మంది ప్రతి రోజూ ఆడుతున్నారని తెలిపారు. త్వరగా డబ్బు సంపాదించడం, వినోదం వంటి అంశాలు ఈ బెట్టింగ్‌కు ప్రధాన ప్రేరకాలుగా నిలుస్తున్నాయన్నారు. యువత, మహిళలు ఆటలు ఆడుతూ పెద్ద మొత్తంలో డబ్బులు పోగొట్టుకుంటున్నారన్నారు. సమావేశంలో సంస్థ దక్షిణ భారత కన్వీనర్ మగేశ్వరన్, రాష్ట్ర ఇన్‌చార్జి డి.లక్ష్మణ్ యాదవ్, డి.భారతి పాల్గొన్నారు.

'మిసెస్ ఆసియా వరల్డ్-2025' విజేత రేవతి



హిమాయత్‌నగర్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): యూఎస్‌తోపాటు భారత్‌లో 16 ఏళ్లకు పైగా సామాజిక సేవ, మహిళా సాధికారత, ప్రపంచ మానవతా విలువల కోసం కృషి చేస్తున్నందుకు గాను 'మిసెస్ ఆసియా వరల్డ్-2025' కిరీటాన్ని నగరానికి చెందిన డాక్టర్ రేవతి దక్కించుకున్నారు. ఈ విషయాన్ని మానస్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ సూర్యరేవతి మెట్టుకూరు శుక్రవారం తెలిపారు. ఈనెల 22న దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ కార్యక్రమంలో ఈ అరుదైన గౌరవం దక్కిందన్నారు.